జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
సోమవారం | 09 | జూన్ | 2025 | పేజీలు: 06



### కన్నుల పండుగగా శ్రీ వేణుగోపాలస్వామి

# విగ్రహా ప్రతిష్టాపన

## మఖ్తల్‌లో కొలువుదీరిన వేణుగోపాలుడు

హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామివారి కరకములచే ప్రాణ ప్రతిష్టాపన

శ్రీ వేణుగోపాల స్వామిని దర్శించుకున్న మంత్రి వాకిటి శ్రీహరి దంపతులు







**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 08 (ప్రజా జ్యోతి):** నారాయణ పేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలోని స్థానిక యాదవ్ నగర్ కాలనీలో వెలిసినటువంటి అతి పురాతనమైన ఎంతో చరిత్ర గల శ్రీ శ్రీ వేణుగోపాల స్వామి విగ్రహా పునః ప్రతిష్టాపన వేడుకలు కండలపండుగగా కొన సాగాయి. ఆదివారం ఉదయం 7:48 నిమిషాలకు శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య శ్రీ హంపి విరూపాక్ష, విద్యారణ్య మహాసంస్థాన పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామివారి కరకములచే శ్రీ వేణుగోపాలస్వామి విగ్రహా పునః ప్రతిష్టాపన కార్యక్రమం వైభవంగా ..మిగతా 2లో



### రైతు విజయోత్సవ కార్యక్రమం

# విజయవంతం

రైతు మహోత్సవ కార్యక్రమం గత 3 రోజులుగా హుస్నాబాద్ పట్టణంలో విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణంలో ఎంపిక చేయవలసిన కారణం సిద్దిపేట జిల్లాతో పాటు చుట్టూ కరీంనగర్, జనగాం, హన్మకొండ జిల్లాల నుండి వచ్చిన రైతులు 3 రోజుల పాటు ఎంతో ఉత్సాహంగా పాల్గొని వ్యవసాయంలో లేటెస్ట్ టెక్నాలజీ వివద మార్పులు గూర్చి చాలా క్లుప్తంగా తెలుసుకున్నారు. మరెన్నో అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు.

## ముగింపు సభకు ముఖ్యఅతిధిగా హాజరైన జిల్లా కలెక్టర్ మను చౌదరి

**హుస్నాబాద్, జూన్ 08 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలో గత మూడు రోజుల పాటు విజయ వంతంగా నిర్వహించిన రైతు మహోత్సవ కార్యక్రమం ముగింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మను చౌదరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రైతు మహోత్సవ కార్యక్రమం గత 3 రోజులుగా ..మిగతా 2లో



### కంపు కొడుతున్న

# వికారాబాద్

## పట్టణ కేంద్రంలో ఎక్కడ చూసినా చెత్తకుప్పలే

విజృంభిస్తున్న మలేరియా, డెంగ్యూ రోగాలు

క్షేత్రస్థాయి తనిఖీలు చేపట్టని మున్సిపల్ కమిషనర్

మెరుగుపడని చెత్త సేకరణ



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 8( ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఎక్కడి కక్కడ చెత్త కుప్పలు పేరుకుపోవడంతో కంపు కొట్టుకుపోతుంది. సంబంధిత మునిసిపల్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో పట్టణ ప్రజల గ్రామాల నుండి వచ్చిన ..మిగతా 2లో



### సామాజిక ఆర్థిక రాజకీయ అసమానత నిర్మూలించడమే

# ఎమ్మార్పీఎస్ ఆశయం

## సుదీర్ఘ కాలం పాటు ఎమ్మార్పీఎస్ ఉద్యమం నడిపి విజయం సాధించాం

పాత్రికేయ మిత్రులకు ఎంఆర్పీఎస్ పక్షాన ఉద్యమ నమస్కారాలు

ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలి

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షుడు ఆనంద్

**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 8(ప్రజా జ్యోతి):** సమాజంలో అట్టడుగు వర్గాల ప్రజలు, పాత్రికేయుల మద్దతుతో సుదీర్ఘ కాలం పాటు ఎమ్మార్పీఎస్ ఉద్యమం నడిపి విజయం సాధించామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కట్టగల ప్రశాంత్ మాదిగ, మహాజన సోషలిస్ట్ ..మిగతా 2లో

## కంపు కొడుతున్న వికారాబాద్

**మొదటి పేజీ తరువాయి...**



రైతులు ముక్కు మూసుకొని అటువైపు నుండి వెళ్లిపోవడం జరుగుతుంది. సంబంధిత మునిసిపల్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం పర్యవేక్షణ లేకపోవడంతో ఎక్కడ చెత్త అక్కడే పేరుకు పోతుంది. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని రైతు బజార్ సిద్ధార్థ స్కూల్, సెయింట్ జూడ్స్ హై స్కూల్ పరిసర ప్రాంతంలో చెత్త పేరుకుపోయింది. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీధులలో చెత్త పేరకపోవడంతో స్థానిక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. కాలువల నుండి వచ్చే దోమలతో డెంగ్యూ, మలేరియా రోగాల బారిన పడుతున్నామని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమను చెత్త నుంచి విముక్తి కల్పించాలని వాపోతున్నారు. రోజు చెత్త బండి వస్తూనే ఉంది కానీ.. సిద్ధార్థ స్కూల్, సెయింట్ జూడ్స్ హై స్కూల్ పక్కన ఉన్న చెత్తను తొలగించడం లేదని ఆ ప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎక్కడ చూసిన చెత్త పేరుకపోయి ప్లాస్టిక్ బాటిల్, ప్లాస్టిక్ కవర్లు, వంటి చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయని వికారాబాద్ మున్సిపల్ ప్రజలు వాపోతున్నారు. వికారాబాద్ మున్సిపల్ కు ఏమైంది..? ప్రతి మున్సిపల్ వాసి మదిలో తొలుస్తున్న ప్రశ్న ఇది. ఎక్కడికక్కడే పేరకపోతున్న వ్యర్థాలు. దాడి చేస్తున్న దోమలు. విజృంభిస్తున్న రోగాలు.. కుక్కల సర్వవిహారం.. తడి పొడి చెత్త సేకరణల వైఫల్యం.. ఇలా చెప్పుకుంటూ పోతే వికారాబాద్ మున్సిపల్ ప్రతి అంశంలోను నిర్లక్ష్యం... అలసత్వం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. వికారాబాద్ మునిసిపల్ పరిధిలో గాడి తప్పిన పాలన. 50 వేల పైగా ఉన్న ప్రజలకు మున్సిపల్ పరిధిలో సేవలు సకాలంలో అందడం లేదు. క్షేత్రస్థాయి తనిఖీలు చేపట్టి.. పరిస్థితులను చక్కదిద్దాల్సిన అధికార యంత్రాంగం పట్టించుకోవడంలేదని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని వార్డులను ను పారిశుద్ధ్యంగా ఉంచాలని కోరుతున్నారు.

## కన్నులపండుగగా శ్రీ వేణుగోపాలస్వామి విగ్రహ ప్రతిష్టాపన

**మొదటి పేజీ తరువాయి...**

జరిగింది. శ్రీ వేణుగోపాలస్వామి విగ్రహ ప్రతిష్టాపనతో పాటు తొలుత ఆలయ ఆవరణలో గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి వినాయకుని విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఆ తర్వాత ఆంజనేయస్వామి, గరుత్మంతుడు పూజ అనంతరం శ్రీ వేణుగోపాల స్వామి విగ్రహానికి ప్రత్యేక పూజ నిర్వహించి ప్రతిష్ట చేశారు. శ్రీ వేణుగోపాల స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి లలిత దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శనం చేసుకున్నారు. అనంతరం శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య శ్రీ హంపి విరూపాక్ష, విద్యారణ్య మహాసంస్థాన పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామివారి మంత్రి వాకిటి శ్రీహరి దంపతులకు శాలువా కప్పి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డిని శాలువా కప్పి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున విచ్చేసిన భక్తుల గోవింద నామస్మరణ మధ్య ధ్వజస్తంభ ప్రతిష్టాపన ఎంత వైభవంగా కొనసాగింది.

ఈ కార్యక్రమంలో బిజ్వార్ మఠాధిపతి ఆదిత్య పరాశ్రీస్వామి స్థానిక నేతలు గవినోళ్ళ బాలకృష్టారెడ్డి,మాజీ ఎంపిపి బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య,మార్కెట్ చైర్మన్ రాధా లక్ష్మారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ బి.గణేష్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నర్సింహ గౌడ్ ,ఆలయ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ శ్రీరామ్, కోశాధికారి కట్టా సురేష్ గుప్తా, రఘు ప్రసన్నభట్, సెక్రటరీ కావలి శ్రీహరి, ఉపాధ్యక్షులు కావలి ఆంజనేయులు, సంయుక్త కార్యదర్శి వాసవి రాము, కర్ని గోపి, నాయకులు కొళ్ల వెంకటేష్, కావాలి తాయప్ప,బోయ రవికుమార్, మామిళ్ళ బుగ్గప్ప, బాల్చేడ్ మల్లికార్జున్ ,బి.రాజశేఖర్ రెడ్డి, కె.సోమశేఖర్ గౌడ్ ,చీరాల సత్యనారాయణ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు విజయోత్సవ కార్యక్రమం
# విజయవంతం

**మొదటి పేజీ తరువాయి...**

హుస్నాబాద్ పట్టణంలో విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణంలో ఎంపిక చేయవలసిన కారణం సిద్దిపేట జిల్లాతో పాటు చుట్టూ కరీంనగర్, జనగాం, హన్మకొండ జిల్లాల నుండి వచ్చిన రైతులు 3 రోజుల పాటు ఎంతో ఉత్సాహంగా పాల్గొని వ్యవసాయంలో లేటెస్ట్ టెక్నాలజీ వివద మార్పులు గూర్చి చాలా క్లుప్తంగా తెలుసుకున్నారు. మరెన్నో అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. మహారాష్ట్ర రైతాంగం అరటి సాగుకు 1980- 85 ప్రాంతంలో డ్రిప్ ను ఉపయోగించేవారు. ఒక ఎకరం 1500 మొక్కల అరటి నాటడం, నీళ్లు ఎక్కువ అందించడం వల్ల ఒకే సైజ్ లో అరటి మొక్క ఎదుగుతాయనే అనే విషయమును పూర్తి అవగాహన చేసుకొని మేరీ రకమైన పంటను పండించారు. అరటి సాగులో దేశంలో 13 శాతం ప్రపంచం లో 2శాతం అక్కడి నుండే వస్తుందన్నారు. వాతావరణం అనుగుణంగా కొంచెం మార్పు చేస్తే ఎంతో లాభాలు పొందవచ్చు





అనే విషయాన్ని మహారాష్ట్ర రైతులు నిరూపించారన్నారు. కామారెడ్డి జిల్లాలో ఎకరంలో 30 గుంటలు వరి 10 గుంటలు చేపల పెంపకం, కూరగాయలు పండ్లమొక్కలు పెట్టారని గోవులు, ఆవులు ఒక షెడ్ వేసి వాటి పేడ మూత్రం వాటిని ట్యాంక్ లో నింపుకుని మొక్క వేర్ల దగ్గర పిచికారి చేసేవారని దానివల్ల ఆర్గానిక్ ఫార్మింగ్ వల్ల అధిక లాభాలు పొందారన్నారు. రైతు నేర్చుకోవడం, నేర్చుకున్న దాన్ని అవలంబించుకునే స్వభావంతో వ్యవసాయం లాభసాటిగా చేస్తున్నారన్నారు. 3 రోజులో సేంద్రీయ పద్ధతుల్లో వ్యవసాయ యాంత్రీకరణ, ఒక పంట నుండి దిగుబడి ఎలా సాధించగలం.

వివిధ స్టాల్ లలో వివిధ విత్తనాలు, నూతన సాంకేతిక పద్దతిలో వ్యవసాయం చేసే విధానాల గూర్చి అందరు రైతులు పూర్తి అవగాహన తెలుసుకున్నారు అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ ఉద్యానవనం పశుసంవర్ధక శాఖ మత్స శాఖ బ్యాంకింగ్ ఇతర ప్రైవేటు రంగాల ప్రతినిధులు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం అయినందుకు ధన్యవాదాలు ఇలాంటి కార్యక్రమాలు చాలా జరుపుకుని ఈ ప్రాంతం సస్యశ్యామలం కావాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని కృషి చేసిన వివిధ శాఖల అధికారులకు ప్రజాప్రతినకు శాలువాతో సత్కరించారు. అనంతరం రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సెల్ ఫోన్ ద్వారా మాట్లాడుతూ రైతు మహోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన స్టాల్ లను రైతులు సందర్శించి నూతన వ్యవసాయ పద్ధతులను, సాంకేతికతలను, పరికరాల వినియోగంపై అవగాహన పెంచుకున్నారని తెలిపారు. రైతు మహోత్సవంను విజయవంతం చేసిన జిల్లా అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, రైతులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి, ఏం సి చైర్మన్, సింగల్ విండో చైర్మన్, వివిధ శాఖల అధికారులు వివిధ ప్రాంతాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఆర్థిక రాజకీయ అసమానత నిర్మూలించడమే ఎమ్మార్పీఎస్ ఆశయం

**మొదటి పేజీ తరువాయి...**

పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు పి ఆనంద్ లు తెలిపారు. వికారాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి దాని అనుబంధ సంఘాల జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గట్లగల్ల ప్రశాంత్ మాదిగ, ఎం ఎస్ పి వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు పి.ఆనంద్ మాదిగ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ మాదిగ సమాజానికి దక్కవలసిన రిజర్వేషన్ హక్కుల కోసం పోరాడుతూనే మరోవైపు నిరాదరణకు గురైన వర్గాలైన వికలాంగుల వృద్దులు వితంతువుల కోసం పోరాడి వారికి పెన్షన్లు సాధించడం జరిగిందన్నారు. గుండె జబ్బుల చిన్నారులకు ఉచిత ఆపరేషన్లు, ఆరోగ్యశ్రీ పథకం, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు, తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు, మహిళ భద్రత కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, తెల్ల రేషన్ కార్డు ప్రజలకు 6 కిలోల బియ్యం పెంపు మొదలగు ఫలితాలను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణమాదిగ నాయకత్వంలో సాధించిందని అన్నారు. ఈ ఫలాలు కేవలం మాదిగల కోసం చేసినవి కావని , అన్ని వర్గాల సంక్షేమం సామాజిక బాధ్యతతో చేసిన ఉద్యమాలని అని అన్నారు. కాబట్టి సమాజ హితమే ధ్యేయంగా ఎమ్మార్పీఎస్ పోరాడుతుందని అన్ని వర్గాల ప్రజలు గుర్తించాలని అన్నారు. సమాజ మద్దతుతో సుదీర్ఘ కాలం పాటు ఉద్యమం నడిపి విజయం సాధించాం.. ఇగ సమాజంలోని అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం నిబద్ధతతో నిలబడతామని, స్వాతంత్రం వచ్చి 67 ఏళ్లు గడుస్తున్నా, ప్రజల సమస్యలు పేదల బాధలు ఎక్కడ అక్కడనే మిగిలిపోయి ఉన్నాయని, అందుకే అంబేద్కర్ ఉన్నప్పటి నుండి మిగిలిన సమస్యలపై ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం, ప్రజలందరినీ ఏకం చేసి ఉద్యమిస్తామని అన్నారు. వర్గీకరణ సాధించిన నేపథ్యంలో సమాజానికి కృతజ్ఞతగా భవిష్యత్ ఉద్యమ కార్యాచరణతో ముందుకు సాగుతామని, మాదిగల కోసం ముప్పై ఏళ్లుగా జరిగిన రాజీలేని పోరాటం విజయవంతమై తెలంగాణలో, ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ వర్గీకరణ అమలు జరుగుతుందని అన్నారు. ఈ విజయానికి కారణం ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు అందించిన సహకారమే అని అన్నారు. దేశంలో ఎన్నో కుల ఉద్యమాలు పుట్టినప్పటికీ లక్ష్యం సాధించే వరకు ఏ ఉద్యమం నిలబడలేకపోయాయి కాని ఎమ్మార్పీఎస్ మాత్రమే సజీవంగా నిలబడి లక్ష్యం చేరిందని దానికి సమాజం ఇచ్చిన సహకారమే ప్రధాన కారణమని అన్నారు. ఈనేపథ్యంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామిదాస్ మాదిగ, జిల్లా ఉప అధ్యక్షుడు బి.కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ప్రకాష్ మాదిగ, ప్రధాన కార్యదర్శి సుభాష్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా కార్యదర్శి డప్పు మహేందర్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు గుట్టకింది రవి కుమార్ మాదిగ, మహిళా నాయకులురాలు అన్నపూర్ణ మాదిగ,పెద్దేముల్ మండల అధ్యక్షుడు ఉమ శంకర్ మాదిగ, యాలల్ మండల అధ్యక్షుడు ఎం.సూర్య ప్రకాష్ మాదిగ, తాండూర్ మండల అధ్యక్షుడు జగదీష్ మాదిగ, మోమిన్ పేట్ మండల అధ్యక్షుడు జైపాల్ మాదిగ, నవపేట్ మండల అధ్యక్షుడు సుధాకర్ మాదిగ, వికారాబాద్ మండల ఇంచార్జి శ్రీనివాస్ మాదిగ, నవపేట్ మండల ఇంచార్జి చిట్టికిద్ద కిష్టన్న మాదిగ, జిల్లా నాయకులు బసప్ప మాదిగ, హరీష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# షాబాద్ మండలంలోని పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన పామెన భీమ్ భరత్

**నిరుపేదల సొంత ఇంటి కలను నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీ**

**సర్థార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి**

**పేదవారికి అండగా ఇందిరమ్మ రాజ్యం**



షాబాద్ జూన్ 8(ప్రజా జ్యోతి) చేవెళ్ల నియోజకవర్గఏ బ్లాక్ ఉపాధ్యక్షురాలు పల్లాటి అశ్విని చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం లోని రుద్రారం, బొబ్బిలిగాం, కొమరబండ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజురు పత్రం చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీం భరత్ ఇవ్వడం జరిగింది,భీంభరత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 హామీలలో ఒక్కోక్కటి గా అమలు చేస్తూ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ఒక్కటి స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ గరీబ్ హటావో గరీబ్ బచావో అనే నినాదంతో ప్రతి గ్రామంలో ఇల్లు లేని పేదవారు ఉండకూడదు అనే ఉద్దేశంతో ఇందిరా గాంధీ భారతదేశంలో ప్రతి గ్రామంలో ఎన్నోఇండ్లు ఇచ్చిన విషయం అందరికి తెలిసినదే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రతి గ్రామంలో నిరుపేదకు ఇండ్లు ఇవ్వడం చాలసంతోషంగా ఉందన్నారు,

వచ్చే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు గా గెలిపించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వని మరింత బలపరచాలని అన్నారు, ఇందిరమ్మ ఇండ్ల పథకం కాంగ్రేస్ ప్రభుత్వం ఉన్నత వరకు అర్వులైన ప్రతిఒక్కరికి లబ్దిచేకూరుతుంది, మొదటి విడతలో నియోజకవర్గనికి 3500 ఇండ్లు మంజురు కగా ఇప్పటికే చాల గ్రామాలలో ఇండ్ల నిర్మాణం జరుగుతుంది అన్నారు మొదటి విడత లో పేరు రాని వారు అధైర్యాపడవద్దు తరువాత రెండవ విడతలో మరిన్ని ఇండ్లు వస్తాయని తెలిపారు.



ఈ కార్యక్రమం లో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి, షాబాద్ మండల కాంగ్రేస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ చెన్నయ్య, మాజీ సర్పంచులు ముక్కు రవి, సత్యనారాయణ, బుచ్చయ్య, షాబాద్ మండలం యువజన కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు సురేందర్, చేవెళ్ల నియోజకవర్గ ఉధ్యక్షురాలు పల్లాటి అశ్విని, కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి,శేఖర్ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం సేవ దళ్ అధ్యక్షులు తొంట రాంచందర్, రుద్రారం గ్రామం కాంగ్రేస్ పార్టీ నాయకులు అల్లవాడ సుదర్శన్, బండి ప్రభాకర్,బండి చంద్ర శేఖర్,చెవిటి రవీందర్, చెవిటి దయాకర్,మాచన్ పల్లి రవీందర్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నక్క పుష్పలత పోచయ్య గౌడ్, మరియు గ్రామస్తులు, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# సహచర ఉద్యోగికి సహకరించడం అంజన్న లక్షణం

**ఉద్యోగ విరమణ సభలో పి ఆర్కే రెడ్డి,మేడి రాధాకిషన్ రావు, పి ఎస్ రెడ్డి**

కొల్చారం ప్రజాజ్యోతి : ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని పి ఆర్కే రెడ్డి,పి ఎస్ రెడ్డి,మెదక్ ఆర్టీసీ డిపో సూపరిండెంట్ మేడి రాధాకృష్ణన్ రావు స్పష్టం చేశారు. ఆదివారం మండల కేంద్రం కొల్చారం లోని బాబా పంక్షన్ హల్ లో సీనియర్ క్లర్క్ సంఘమేశ్వర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అసిస్టెంట్ డిపో మేనేజర్ తిమ్మన్న గారి ఆంజనేయులు ఉద్యోగ విరమణ ఆత్మీయ సభకు పి ఆర్కే రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై





ప్రసంగించారు. తన దైనా శైలిలో వీదులు నిర్వహిస్తూ సహచర ఉద్యోగుల కష్ట సుఖాల్లో పాలు పంచుకొని తోడ్పాటు అందించిన ఆంజనేయులు ఎల్లపుడు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడుని కోరుతున్నానని తెలిపారు. విధులు నిర్వహించడమే కాదు ఇతరుల సమస్యలను సైతం తన ధనుకొని పరిష్కరించిన వ్యక్తి ఆంజనేయులు అని కొనియాడారు. కార్యక్రమంలో సంగమేశ్వర్,సుబ్బారావు,నాగేందర్, నర్సప్ప, రాంకిష్టయ్య, రాజు,మాజీ సర్పంచ్ రాజగౌడ్, శేఖర్, ప్రభాకర్, ముత్యం ప్రవీణ్, చిన్న రాములు, సిద్దిరాములు,భాస్కర్,మహేశ్వర్ రెడ్డి, రాజేందర్, ఉపేందర్, నవీన్,సాయికుమార్, అరుణ్,రఘు, కిరణ్, అనిల్, శ్రీనివాస్, నాగరాజు, సుదర్శన్, నర్సిములు, వెంకట్, శంకర్,సత్యం, వీరబాబు, మహిళలు తదితరలు పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వచేసిన ఇసుక సీజ్

**ఇసుక రవాణా పై అడ్డుకట్ట వేస్తాం!**

**యాలాల ఎస్సై గిరి**



- ఓ వెంచర్‌లో భారీగా ఇసుక నిల్వలు
- పట్టణ శివారులోనుండి ఇసుక రవాణా
- అధికార పార్టీని అడ్డుపెట్టుకొని అక్రమ దందా!

## తాండూరులో ఇసుక మాఫియా

తాండూరు జూన్ 07 ప్రజాజ్యోతి : తాండూర్‌లో ఇసుక మాఫియాకు అడ్డూ అదుపూ లేకుండా పోయింది. యాలాల మండల పరిసర ప్రాంతాలలో నుండి రాత్రి వేళలో అక్రమంగా ఇసుక తరలించి భారీగా నిల్వ చేసుకున్నారు. తాండూరులో ఇసుక మాఫియాని అడ్డుకునేందుకు అధికార యంత్రాంగం కళ్ళు మూసుకునట్లు కనిపిస్తుంది. దీంతో కాగ్నానదిలో భారీగా ఇసుక నిల్వలు ఉండటంతో ఇదే అదునుగా భావించిన కొందరు వ్యక్తులు అక్రమంగా ఇసుక తరలించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు కనిపిస్తుంది. ఈ అక్రమ దందా వెనుక అధికార పార్టీ నేతల ప్రమేయం కూడ ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ ఇసుక రవాణా కొనసాగుతుందని పోలీసులకు సమాచారం ఇస్తే అసలుకే మోసం అన్నట్లు నేరుగా ఇసుక మా ఫ్యాకేజ్ సమాచారం పోతుందనే అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. ఓ ప్రైవేట్ వెంచర్లో సుమారు 100 ట్రాక్టర్ల కు పైగా ఇసుకను అక్రమంగా నిల్వ చేశారు. రోజు రోజుకు భూగర్భ జలాలు తగ్గుముఖం పట్టే ప్రమాదం పొంచి ఉందని పలువురు చెప్తున్నారు. ఇసుక అక్రమ రవాణా కారణంగా భూగర్భ జలాలు మరింత అడుగంటిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని ఓవైపు ఆదేశాలు ఉంటే ఇసుక దొరకక ఇబ్బందులు పడుతున్న వారు అనేకమంది ఉన్నారు. ఇళ్ల నిర్మాణాలకు ఇసుక అవసరం వస్తే సవాలక్ష నిబంధనలు చెప్పే అధికారులు ఇసుక అక్రమ రవాణా దారుల విషయంలో మాత్రం నోరు మెదపడం లేదనే ఆరోపణలు వున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికార యంత్రాంగం అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను జప్తు చేసి ఇందిరమ్మ ఇండ్లకు తరలించాలని కోరుతున్నారు.



తాండూరు జూన్ 08 ప్రజా జ్యోతి :- తాండూర్ లో ఇసుక మాఫియా అనే ప్రజా జ్యోతి కథనానికి తెరపడింది. యాలాల మండల పరిధిలోకి వచ్చే ఇసుక నిల్వ ప్రాంతాన్ని రెవెన్యూ, పోలీస్ అధికారులు సందర్శించారు. అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను రెవెన్యూ,పోలీస్ అధికారులు ఆదివారం సీజ్ చేశారు. యాలాల మండల పరిధిలోని కోకట్ శివారులో అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను సీజ్ చేసినట్లు రెవెన్యూ, పోలీస్ అధికారులు వివరించారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ వేణు, పోలీసులు కలిసి వెళ్లి అక్కడి ప్రాంతాన్ని పరిశీలించారు. ఓ వెంచర్లో సుమారు 100 ట్రాక్టర్ల కు పైగా ఇసుకను అక్రమంగా నిల్వ చేసిన వ్యక్తులు ఎవరనేది ఆరాతిస్తున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా యాలాల ఎస్సై గిరి మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా రవాణా చేయడానికి నిలువ చేశారనే అనుమానం వ్యక్తం చేశారు. అంతే కాకుండా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అపార్ట్మెంట్ల సమస్యల పరిష్కారానికి కృషి

**తిరుమల అపార్ట్మెంట్ వాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్**





కంటోన్మెంట్/ సికింద్రాబాద్ జూన్ 8 (ప్రజా జ్యోతి) ఓల్డ్ బోయిన్పల్లి తిరుమల అపార్ట్మెంట్ ప్రాంతంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తెలిపారు . ఈ నేపథ్యంలో ఆదివారం అపార్ట్మెంట్ వాసులతో సమావేశమయ్యారు. ఈ క్రమంలో స్ట్రీట్ లైట్, స్పీడ్ బ్రేకర్, ట్రీ కటింగ్ సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు.

ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్ వాసులు అధ్యక్షుడు సంపత్ రావు, శ్రీకాంత్, రవికుమార్ ,మోహన్ శర్మ, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాలయ్య, శ్యామ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహా వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



పరిగి, జూన్ 08 (ప్రజాజ్యోతి) : పరిగి మున్సిపల్ పరిధిలోని నజీరాబాద్ తండాకి చెందిన సందీప్ వారి చెల్లెలు వివాహా వేడుకల్లో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని నూతన వధువురులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పరిగి మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, మాజీ కౌన్సిలర్లు జేపిసి రవి, మీర్ తాహేర్ అలీ, బలాల, తదితర నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ యునైటెడ్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగ ఎన్నిక



హైదరాబాద్, జూన్ 08 (ప్రజా జ్యోతి) :తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ యునైటెడ్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. ఆదివారం దోమలగూడ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ యునైటెడ్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా సాదుల శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా శతరాజు మురళి, జనరల్ సెక్రటరీగా సత్తు వెంకన్న, జాయింట్ సెక్రటరీగా మేడబోయిన నరసింహ, ట్రెజరర్ గా తలుపునూరి అశోక్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా మేదరి రాజేందర్, వడ్లకొండ నగేష్, రాష్ట్ర సలహాదారులు తేలుకంటి మురళి, స్టేట్ కో-కన్వీనర్ కాళ్ళ ప్రభాకర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అధ్యక్షడి చేతులమీదుగా అందజేశారు.

## ఆడపడుచు వివాహానికి పుస్తె మెట్టెలు అందజేత

### మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త.



శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 08 శివ్వంపేట మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన పాంబండ మంజుల ముత్యాలు కూతురు పవిత్ర,వివాహనికి మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి పుస్తె మెట్టెలు ఆ కుటుంబానికి అల్లిపూర్ రఘు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తాళ్ల రఘుగౌడ్,రామకృష్ణ గౌడ్,పాంబండ శ్రీనివాస్, సత్తయ్య, ప్రవీణ్,నర్సింలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుకా ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఇండియన్ రైల్వే సర్వీసెస్ అధికారిణి పూదరి మనీష



హుస్నాబాద్, జూన్ 08 (ప్రజా జ్యోతి) హుస్నాబాద్ పట్టణానికి చెందిన 2019 బ్యాచ్ ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీసెస్ (ఐఈఎస్) ఆఫీసర్ పూదరి మనీష - మనోజ్ దేవేందర్ గౌడ్ దంపతులు ఆదివారం శ్రీ రేణుకా ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు.

వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం తెలిపిన పూజారులు అమ్మవారి ఆశీర్వాదాలు అందించారు. ప్రస్తుతం సౌత్ సెంట్రల్ రైల్వేస్ (ఎస్సిఆర్) సికింద్రాబాద్లో డిఎస్టిఈ గా చేస్తున్నారు. తాను హుస్నాబాద్ లోనే పుట్టి పెరిగానని, ప్రాథమిక విద్యాభ్యాసం ఇక్కడే పూర్తయిందని తన చిన్నప్పటినుండి ప్రతి సంవత్సరం అమ్మ, నాన్న, చెల్లెలితో కలిసి శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లిని దర్శించుకుంటున్నానని ఎంతో మహిమగల దేవత అని కోరుకున్న కోరికలు తీర్చే మా కులదేవత అని అన్నారు. ప్రతి సంవత్సరం వేసవి కాలంలో నెలరోజుల పాటు అత్యంత వైభవంగా జరిగే ఈ జాతరకు ఉత్తర తెలంగాణలోని చాలా ప్రాంతాల నుండి మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాల ప్రజలు



వచ్చి అమ్మవారిని దర్శించుకుంటారని చెప్పుకొచ్చారు. కాకతీయుల కాలం నాటి ఈ ఆలయం ఎంతో ప్రసిద్ధి చెందినది అని ఈ ఆలయ అభివృద్ధికి తన వంతు తోడ్పాటు ఎల్లవేళలా ఉంటుందని అది తన అదృష్టం అని అన్నారు. వీరితో పాటు వీరి తల్లిదండ్రులు పూదరి కుమారస్వామి,లావణ్య చెల్లెలు పూదరి మన్విత అమ్మవారిని దర్శించుకున్నారు.

వీరితో పాటు గీత పారిశ్రామిక సహకార సంఘం ( సొసైటీ ) అధ్యక్షులు పూదరి వరప్రసాద్ గౌడ్, ఆలయ ఉత్సవ కమిటీ డైట్కరెక్టర్లు పచ్చిమట్ల రాధ, గడిపే రమా , వెంకటస్వామి ,

రాజు, రాజు రెడ్డి , గౌడ సంఘం నాయకులు కక్కెర్ల రవీందర్ గౌడ్,

ఆలయ ఈవో పీసర కిషన్ రావు, అర్చకులు పరమేశ్వర్, సిబ్బంది కుమార్, రమేష్ ఆలయ పూజారులు తదితరులు ఉన్నారు.

# భార్య కాపురానికి రాదేమోనని

### భర్త ఊరేసుకుని ఆత్మహత్య

### నిర్మల్ నగర్ గ్రామంలో ఘటన



జగదేవపూర్: జూన్ 08(ప్రజాజ్యోతి) భార్య కాపురానికి రాదేమోనని తీవ్ర మనస్తాపం చెందిన భర్త ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని నిర్మల్ నగర్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై చంద్రమోహన్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కర్రే కిరణ్(27) గత ఐదేళ్ల క్రితం కామారెడ్డికి జిల్లాకు చెందిన నీరజ అనే అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. అప్పటినుండి గ్రామంలోనే ఉంటూ వ్యవసాయ పనులతో పాటు పెయింటింగ్ పనులు నిర్వహిస్తున్నాడు. నీరజ గజ్వేల్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో పనిచేస్తుంది. కాగా ఇటీవల భార్యాభర్తల మధ్య కుటుంబ విషయాలలో వివాదాలు చోటు చేసుకున్నాయి. దీంతో గత కొన్ని రోజుల క్రితం భార్య నిరజ ఇంట్లో చెప్పకుండానే వెళ్ళిపోయింది. అనంతరం భర్త కిరణ్ తన భార్యకు సెల్ ఫోన్ కు సమాచారం తెలుసుకోవడానికి ఫోన్ చేయగా ఫోన్ స్విచాఫ్ వచ్చింది. దీంతో బంధువులకు నీరజ కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం సేకరించగా ఆచూకీ లభించలేదు. దీంతో తీవ్ర మనస్థాపానికి చెందిన కిరణ్ శనివారం సాయంత్రం తమ ఇంటిలోనే మంచం నవారుతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. వెంటనే 108 ద్వారా గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి తీసుకెళ్లగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై చంద్రమోహన్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. మృతుడికి ఇద్దరు ఐదేళ్ల లోపు కూతుర్లు ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ చంద్రమోహన్ మాట్లాడుతూ భార్య భర్తల మధ్య చిన్నపాటి వివాదాలు చోటు చేసుకున్నప్పుడు సమస్యలను పరిష్కరించుకోవాలి కానీ క్షణికావేశంలో ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటే కుటుంబ సభ్యులు పిల్లలు అనాథలుగా మారుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మహత్య సమస్యలకు పరిష్కారం కాదని ఎవరు కూడా ఆత్మహత్యలు చేసుకోవద్దని సూచించారు. నిర్మల్ నగర్ లో అందరితో కలిసి మెలిసి ఉండే కిరణ్ ఆత్మహత్యతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# జనంసాక్షి ఎడిటర్ రెహమాన్ పై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలి

**ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలి**

**టీయూడబ్ల్యూజే (ఐజేయు) నాయకుల డిమాండ్**





నాగర్ కర్నూల్,జూన్ 08(ప్రజా జ్యోతి) జోగులాంబ జిల్లా రాజోలు మండలం పెద్దధన్వాడ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా అక్కడి 12 గ్రామాల ప్రజలు నిరసన వ్యక్తం చేయగా,ఇరువర్గాల మధ్య జరిగిన ఘటనతో ఎలాంటి సంబంధం లేని జనంసాక్షి పత్రిక సంపాదకుడు రెహమాన్ పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు)నాగర్ కర్నూల్ తాలూకా అధ్యక్షుడు సందు యాదగిరి, ప్రధాన కార్యదర్శి సాయిలు సాగర్ లు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ పర్యావరణానికి,జల కాలుష్యానికి కారణమవుతున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ప్రజలు చేస్తున్న పోరాటానికి జనంసాక్షి పత్రిక కవరేజీ ఇవ్వడాన్ని జీర్ణించుకోలేని ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఇచ్చిన తప్పుడు పిర్యాదు తో స్థానిక పోలీసులు కక్ష పూరితంగా హైదరాబాద్ లో ఉన్న జనంసాక్షి ఎడిటర్ పై అక్రమంగా కేసును బనాయించడం సరైంది కాదని,ఇది ముమ్మాటికీ ప్రశ్నించే వారి గొంతు నొక్కడమేనని అన్నారు. రెహమాన్ పై పెట్టిన కేసును విరమించుకోవాలని ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యంపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని,యాజమాన్యం ఇచ్చిన తప్పుడు ఫిర్యాదు పై సమగ్ర విచారణ జరిపించి జనంసాక్షి సంపాదకుడు రెహమాన్ పై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా



శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 08: శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామం లో నిర్మించి,ఉత్సవాలు నిర్వహిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సాహంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించిన మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా,ఈ కార్యక్రమంలో చింత స్వామి,పిల్లుట్ల ఆలయ కమిటీ చైర్మన్ పిల్లి శివకుమార్,పిల్లుట్ల తెరాస అధ్యక్షులు బుర్ర ఆంజనేయులు గౌడ్,బుర్ర పెద్ద పోచ గౌడ్,బుర్ర శ్రీనివాస్ గౌడ్,బుర్ర తిరుపతి గౌడ్,బుర్ర శ్రీనివాస్, మంగలి శ్రీనివాస్,బాసంపల్లి శ్రీధర్ గౌడ్,రాఘవేందర్ గౌడ్,కర్రె అంజాగౌడ్,డప్పు సర్పంలు,దాసరి లింగం,గుర్రాల మల్లేష్, గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలికి ఆర్థిక సాయం అందజేత



శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 08: శివ్వంపేట మండలం దొంతి గ్రామానికి చెందిన వంజరి సాయమ్మ (80) వృద్ధురాలికి కిడ్నీలో రాళ్లు ఉన్నందున ఆపరేషన్ చెయ్యాలని వైద్యులు సూచించారు,విషయం తెలుసుకున్న మాజీ జెడ్ పి టి సి పబ్బ మహేష్ గుప్త 5000 రూపాయలు ఆర్థిక సాయం గ్రామస్తులు ద్వారా అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్త,మాజీ గ్రామ ఉపసర్పంచి కోదాస్ సత్యనారాయణ,హరి,నరేష్,బొడ్డు సుధాకర్,చాకలి దశరథ,బ్యాగరి సత్యనారాయణ,కోదాస్ రాజు,గంగం నరేందర్ పాల్గొనడం జరిగింది

## ట్రాక్టర్, పల్సర్ ఢీ

**తల్లి,కొడుకు దుర్మరణం**





జడ్చర్ల జూన్ 8 (ప్రజాజ్యోతి) నియోజకవర్గంలోని నవాబుపేట మండల పరిధిలో దేపల్లి గేట్ సమీపంలో ఆదివారం మధ్యాహ్నం పల్సర్ వాహనాన్ని ట్రాక్టర్ అతివేగంగా వచ్చి ఢీకొట్టడంతో పల్సర్ వాహనాన్ని నడుపుతున్న నవాబుపేట మండల కేంద్రానికి చెందిన మరికంటి యాదగిరి (22), ఆయన తల్లి మరికంటి లక్ష్మమ్మ (50) వాహనంపై నుండి ఎగిరిపడి అక్కడికక్కడే దుర్మరణం చెందారు. కొందుర్గు మండల కేంద్రంలో జరిగిన బంధువుల వివాహ వేడుకకు హాజరై తల్లి కొడుకు పల్సర్ వాహనంపై తిరుగు ప్రయాణమై దేపల్లి గేట్ సమీపంలోకి రాగానే కాసులబాద్ కు చెందిన పిచ్చకుంట్ల శ్రీకాంత్ అతివేగంగా ట్రాక్టర్ ను నడుపుకుంటూ వచ్చి వారి వాహనాన్ని ఢీకొట్టాడు. దాంతో పల్సర్ వాహనం పైనుండి తల్లి,కొడుకు ఎగిరి క్రింద పడి అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు.ఈ సంఘటనకు సంబంధించి మృతుడి తండ్రి,మృతురాలి భర్త అయిన నవాబుపేట మండల కేంద్రానికి చెందిన మరికంటి వెంకటయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

## అలనాటి మధుర స్మృతుల కోసం ఒక రోజు అంటూ



**పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

**ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన పూర్వ విద్యార్థులు**

శివ్వంపేట ప్రజాజ్యోతి మే 08: మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని పిలుట్ల గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 2000-2001 బ్యాచ్ కి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు లింగాపూర్ గ్రామ శివారు లోని గార్డెన్లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు వారికి క్రమశిక్షణతో విద్యాబోధన అందించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు,అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.అదేవిధంగా పూర్వ విద్యార్థులు అందరూ ఒకే వేదికపై కలుసుకొని గత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంబురపడ్డారు,ఇలా కలుసుకోవడం సంతోషం ఉంది అని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు శర్మ, వీరప్ప, సాయిలు,బసవరాజ్,పూర్వ విద్యార్థులు కొత్తపేట సారా శేఖర్ గౌడ్,బ్రాహ్మణపల్లి కొండల్,రాజా గౌడ్,శేఖర్,అంజి,అల్లిపూర్ మధుసూదన్,కొత్తపేట శ్రీశైలం, రాజు,పిలుట్ల ఆంజనేయులు,స్వామి, తుజాల్పూర్ బిక్షపతి,గొల్లపల్లి శేఖర్, స్వప్న,లక్ష్మి, సుజాత,వనజ,హేమావతి తదితరులు ఉన్నారు

## మృగశిర కార్తె.. రహదారిపై ఇబ్బందే



నర్సాపూర్ జూన్ 08: (ప్రజాజ్యోతి) రోహిణి కార్తె ముగియడంతో ఆదివారం మృగశిర కార్తె ప్రారంభమైంది.దీంతో గ్రామాల,పట్టణంలోని ప్రజలు మొదటి రోజున చేపలు తినడం ఆనవాయితీగా భావిస్తూ చేపలు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపారు.నర్సాపూర్ పట్టణ కేంద్రంలో రోడ్డుపై చేపల విక్రయాలు జోరుగా సాగాయి.ఉదయం నుండి సాయంత్రం వరకు ఎక్కడ చూసిన చేపల కొనుగోలు సందడి ఎక్కువగా కనబరిచింది.దీంతో రోడ్డుపై చేపల విక్రయం వాహన చోదకులకు పలు ఇబ్బందులకు గురిచేశాయి.

# మేకల కనకయ్య ముదిరాజ్ కు ఘన సన్మానం



**మర్కూక్ జూన్ 08(ప్రజాజ్యోతి )** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీ దుర్గామాత విగ్రహ ప్రతిష్ట మహోత్సవం వైభవంగా నిర్వహించారు ఆదివారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ముగింపు వేడుకలు వైభవంగా నిర్వహించారు అందులో భాగంగా ముదిరాజ్ సంఘం సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్ శ్రీ దుర్గమాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం విందు భోజనం ఏర్పాటు చేశారు ఈ విందు భోజనం కార్యక్రమంలో పాల్గొన్న జగదేవపూర్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాగుల రాజు ముదిరాజ్, మర్కుక్ మండల ముదిరాజ్ సంఘం నాయకులు డాక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో మేకల కనకయ్య ముదిరాజ్ కు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ మేకల కనకయ్య ముదిరాజ్ సేవలు అభినందనీయం అని వ్యాపార రాజకీయ రంగంలో రాణిస్తూ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న మేకల కనకయ్య ముదిరాజ్ కు వారి కుటుంబ సభ్యులకు శ్రీ దుర్గామాత కరుణ కటాక్షాలు కలకాలం ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల తాజా మాజీ వైస్ ఎంపీపీ మంద బాలరెడ్డి,నాయకులు గోపాల్ రెడ్డి,రాజిరెడ్డి, కొండల్ రెడ్డి, రవి జైన్,మల్లేశం యాదవ్, తదితరులు పాల్గొన్నారు

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు



**నాగర్ కర్నూల్ జూన్ 8 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసుకునెల రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాగర్ కర్నూలు జిల్లా తిమ్మాజీపేటమండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని లబ్ధిదారులకు లబ్ధి పొందిన అర్హులను భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలకు విడతలవారీగా ఐదు లక్షల రూపాయలను లబ్ధిదారులకు అందిస్తుందన్నారు. లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని నిర్మాణపు పనులను లబ్ధిదారులను తక్కువ ఖర్చుతో ఇళ్ల నిర్మాణ విధానాన్ని లబ్ధిదారులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని హౌసింగ్ అధికారులను కోరారు. ఇళ్ళ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ యాప్ లో నమోదు చేస్తూ లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం సహాయం వెంటనే అందేలా చర్యలు చేపడుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ బహదూర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాధవులు,

ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు మహమ్మద్ ఉస్మాన్, లక్ష్మీనారాయణ, అబ్దుల్ రావుఫ్, లింగం లీలావతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శుభకార్యానికి వెళ్లి వస్తుండగా బైక్ పై నుండి పడి వ్యక్తి మృతి



**జడ్చర్ల జూన్ 08 (ప్రజా జ్యోతి)** తన బంధువుల ఇంట్లో వివాహానికి హాజరై తిరుగు ప్రయాణం అవుతుండగా ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం సాయంత్రం నియోజకవర్గంలోని మిడ్జిల్ మండలంలో చోటుచేసుకుంది. మిడ్జిల్ ఎస్సై శివ నాగేశ్వర నాయుడు తెలిపిన వివరాల ప్రకారం బాలనగర్ మండలం పోచమ్మ గడ్డ తండా గ్రామానికి చెందిన ఉడిత్యవత్ చంద్రు భోజ్యా నాయక్ 44 ఎర్రగుంట తండాలో తన బంధువుల ఇంట్లో వివాహానికి హాజరై తిరుగు ప్రయాణం అయ్యాడు ఈ క్రమంలో మిడ్జిల్ మండలం పరిధిలోని వేముల శివారులో వెల్జాల్ వెళ్లే రోడ్డుపై సాయంత్రం తన ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడడంతో భోజ్యా నాయక్ కు తీవ్ర గాయాలయ్యాయని వెంటనే చికిత్స నిమిత్తం 108 వాహనంలో జడ్చర్ల ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మార్గం మధ్యలో మృతి చెందినట్లు జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు తెలిపారని ఈ ఘటనపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడతామని ఎస్సై తెలిపారు. కాగా బంధువుల వివాహానికి హాజరై తిరుగు ప్రయాణం అవుతుండగా చంద్రు భోజ్యా నాయక్ మృతి చెందడంతో వారి కుటుంబంలో రోదనలు మిన్నంటాయి ఈ విషయం తెలిసి పెళ్ళింట విషాదఛాయలు కలుగుతున్నాయి.

# పాఠశాల భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్, జూన్ 08 ప్రజా జ్యోతి** తాడూరు మండల పరిధిలోని ఐతోల్ గ్రామంలో ఆదివారం న్యూ విషన్ పాఠశాల నూతన భావనాన్ని ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డిప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్,మాజీ కౌన్సిలర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# కుటుంబ కలహాలతో భార్య భర్తల గొడవలతో మృతి చెందిన భర్త



**రాయపోల్ జూన్ 8 ప్రజా జ్యోతి** కాపురం విషయంలో భార్య భర్తలు గొడవ పడడంతో పుట్టింటికి వెళ్ళిన భార్య తిరిగి రావడంలేదని కుటుంబ కలహాలతో కలత చెంది వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. రాయపోల్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన బోనగిరి బాలయ్య (65) వ్యవసాయం పై ఆధారపడి జీవిస్తుంటారు. వీరికి ముగ్గురు సంతానం కలరు. భువనగిరి బాలయ్య-బోనగిరి హంసవ్వ భార్య భర్తలు కాపురం విషయంలో గొడవ పడగా రెండు నెలల క్రితం హంసవ్వ ఎల్కల్ వారి అమ్మగారి ఇంటికి వెళ్లిపోయింది. అప్పటి నుంచి పలుమార్లు చెప్పిన గ్రామ పెద్దల సమక్షంలో సఖ్యత కుదిరించడానికి మాట్లాడించిన హంసవ్వ రాలేదు. ఇట్టి విషయాన్ని తన పెద్ద కూతురు గంగిరెడ్డి కనకవ్వతో చెప్పుకొని బాలయ్య బాధపడుతుండేవాడు. భార్య భర్తల కలహాలతో విరక్తి చెంది బాలయ్య ఆదివారం ఉదయం వారిని ఇంటి పక్కన ఉన్న చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా, వారు పోలీసులకు సమాచారం అందించి వెంటనే గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిశీలించిన వైద్యులు బాలయ్య మృతి చెందినట్లు ధృవీకరించారు. మృతుడి కూతురు గంగిరెడ్డి కనకవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రాయపోల్ ఎస్సై రఘుపతి తెలిపారు.